# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 23-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక102 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## 30-35 ఏళ్లుగా ఇదే నా లైఫ్

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ గత కొన్నేళ్లుగా తీవ్రమైన భద్రతాపరమైన ముప్పును ఎదుర్కొంటున్న విషయం అందరికీ తెలిసిందే. 2018 నుంచి ఈ బెదిరింపులు కొనసాగుతుండటంతో ఆయన బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కేవలం సినిమా షూటింగ్‌లు, ప్రమోషన్లకు మాత్రమే పరిమితమవుతున్నారు. ఇటీవల 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో' మూడో సీజన్‌లో తొలి అతిథిగా పాల్గొన్న సల్మాన్, తన ప్రస్తుత జీవనశైలి గురించి పలు ఆసక్తికర

## మాటమార్చిన హిజ్బుల్లా...

ఇప్పటికే ఇజ్రాయెల్, అమెరికా దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి, దాడులతో సతమతమవుతున్న ఇరాన్‌కు మరో ప్రతికూల పరిణామం ఎదురైంది. ఇరాన్‌కు నమ్మకమైన మిత్రపక్షంగా, లెబనాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న హిజ్బుల్లా ఉగ్రవాద సంస్థ అనూహ్యంగా తన వైఖరిని మార్చుకుంది. గతంలో ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడి చేసేందుకు సిద్ధమని ప్రకటించిన హిజ్బుల్లా, ఇప్పుడు ఆ మాటను వెనక్కి తీసుకుంది.

# అందుకేనా సిఫారసు చేసింది..

**పాకిస్తాన్ తీరుపై మండిపడ్డ అసదుద్దీన్ ఒవైసి**



**హైదరాబాద్, జూన్ 22,** నిజం చెపుతాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను నోబెల్ శాంతి పురస్కారానికి పాకిస్తాన్ సిఫారసు చేయడంపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య వివాదంలో అమెరికా ప్రవేశించడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పాకిస్తాన్ ట్రంప్‌ను శాంతి పురస్కారానికి సిఫారు చేసింది అందుకేనా? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికా అధ్యక్షుడితో భోజనం చేసింది అందుకేనా? ఈరోజు అవన్నీ బహిర్గతమయ్యాయి' అని వ్యాఖ్యానించారు. ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడి చేయడాన్ని ఖండించారు. ఇది అంతర్జాతీయ చట్టం, యూఎస్ చార్టర్‌ను ఉల్లంఘించడమేనన్నారు. ఇలా చేయడం ద్వారా రాబోయే ఐదేళ్లలో ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారుతుందని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానన్నారు. ప్రస్తుతం చాలా గల్ఫ్ దేశాలు సైతం తమకు అణ్వాయుధ సామర్థ్యం అవసరమని భావిస్తాయన్నారు. 16 మిలియన్లకుపైగా భారతీయులు గల్ఫ్, మధ్యప్రాశ్చంలో నివసిస్తున్నారని మనం గుర్తుంచుకోవాలన్నారు. ఆ ప్రాంతంలో యుద్ధం జరిగితే.. దురదృష్టవశాత్తు అది జరిగే అవకాశం ఉందని.. అది అక్కడ నివసిస్తున్న భారతీయులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ అరబ్ దేశాలు, గల్ఫ్ దేశాలన్నింటిలో భారతీయ కంపెనీల పెట్టుబడులు, విదేశీ పెట్టుబడుల్లో ఎక్కువ భాగం ఈ ప్రాంతం నుంచే వస్తాయన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనేది కేవలం పుకారేనన్నారు. అమెరికా చేసిన ఈ దాడి పాలస్తీనియన్లను ఊచకోత కోయబోతున్న నెతన్యాహుకు సహాయపడిందని అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు.

# ఫోన్ ట్యాపింగ్‌కు కేసీఆర్‌దే బాధ్యత




**హైదరాబాద్ జూన్ 22,** నిజం చెపుతార

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి తీవ్ర దుమారం రేగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లదే పూర్తి బాధ్యత అని, వారి ప్రమేయం, కనుసన్నలతోనే ఈ మొత్తం వ్యవహారం నడిచిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ కుంభకోణంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరూ చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సిందేనని, దోషులు ఎంతటి వారైనా జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన మాట్లాడిన హెచ్చరించారు. హైదరాబాద్‌లో మీడియాతో

### పంచాయతీ కార్యదర్శులను
# క్రమబద్ధీకరించాలి




**హైదరాబాద్ జూన్ 22,** నిజం చెపుతాం

గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం, మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యల గురించి మంత్రి సీతక్కకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు లేఖ రాశారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా 2019లో నాటి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించింది. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి. నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయింది. పారిశుద్ధ్యం పడకేసింది. వీధి దీపాల నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయి. చివరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్టీఏ టాక్స్ కట్టలేక

## మున్నూరు కాపు సంఘం
## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాసరావు



హైదరాబాద్,జూన్22, (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధూళిపాల శ్రీనివాసరావును రెండోసారి నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండ దేవయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మున్నూరు కాపు సంఘం కోసం కృషి చేస్తున్న ధూళిపాల శ్రీనివాసరావును గుర్తిస్తూ రాష్ట్ర కమిటీ కి రెండోసారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవ సారి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన కొండా దేవయ్య రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు

# మూడు రోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ జూన్ 22,** నిజం చెపుతాం

తెలంగాణలో రాబోయే కొన్ని రోజులు వాతావరణ పరిస్థితులు అస్థిరంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. జూన్ 22 నుండి 25 వరకు రాష్ట్రంలో మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది.

ఈ సమయంలో రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు మోతాదైన వర్షాలు పడే అవకాశం ఉంది. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల హెచ్చరిక ఇప్పటివరకు లేదు. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

రాష్ట్రంలో ఉరుములు, ఈదురుగాలులతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారలు పేర్కొన్నారు. అయితే, భారీ లేదా అతి భారీ వర్షాల కురుస్తాయని హెచ్చరిక లేనప్పటికీ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

దేశంలోని దక్షిణ, మధ్య ప్రాంతాలలో చురుగ్గా ఉండే ద్రవిడ రుతుపవనాల ప్రభావం కారణంగా ఈ వాతావరణ మార్పులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో మెరుపులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. జూన్ 26 నుండి వర్షపాతం తగ్గే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. అయితే, ప్రజలు స్థానిక వాతావరణ సమాచారాన్ని పర్యవేక్షించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర తెలంగాణ మున్నూరు కాపు సంఘం
# రాష్ట్ర అధ్యక్షులుగా కొండా దేవయ్య

హైదరాబాద్, జూన్ 22 , నిజం చెపుతాం : కులగణలో కాపులకు అన్యాయం జరిగిందని రావు రెడ్డి పేరు పక్కనున్నట్ల మనవాళ్లు రావు అని రాపించుకుంటే రావుల కెళ్ళిపోయిందని , రెడ్డి అంటే రెడ్డిలకు వెళ్లిపోయి కాపుల సంఖ్య తగ్గిపోయిందని కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య అన్నారు. ఆదివారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కాపు సంఘం అధ్యక్ష కార్యదర్శులు, సభ్యుల ఎన్నిక జరిగిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుల జనగణన సర్వే చేసే లోగా చ పటేల్ అని గెజిటెడ్ లో తీర్మానం చేయించుకొని గెజిటెడ్ తెచ్చుకోవాలన్నారు. రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి కూడా మున్నూరు కాపులకు లేదని కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి పద ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించినారని రెండు సంవత్సరాల గడుస్తున్న ఇంతవరకు ఏర్పాటు చేయలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి బాలబాలిక రాష్ట్ర భవనాల కోసం ఫండ్స్ ఇస్తానన్నారు అవి కూడా మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోకాపేటలో భవన నిర్మాణం చేసుకోవడానికి మొదటి విడతలో ఒక 20 కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జనాభా ప్రాతిపదిక మీద కార్పొరేషన్లలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఒక రాజ్యసభ గాని ఎమ్మెల్సీలు కూడా అవకాశం ఇయ్యాలని ముఖ్యమంత్రి



కి, రాహుల్ గాంధీ కి వినతిపత్రం ఇవ్వాలని తీర్మా నం చేయడం జరిగిందని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి 10 జిల్లాలలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వడం జరిగిందని, 33 జిల్లాలలో ప్రతి జిల్లాకు ఒక వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీ స్టేట్ ఆర్గనైజ్ సెక్రటరీ స్టేట్ సోషల్ మీడియా సెక్రెటరీ, రాష్ట్ర అధికార ప్రతినిధి, స్పోక్ పర్సన్ పర్సన్ ఆరుగురు సభ్యులను 33 జిల్లాలకు నియమించి వారికి నియాక పత్రాలు అందజేయడం జరిగింది.

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై అధికారులు
## దృష్టిపెట్టాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్ జూన్ 22,** నిజం చెపుతాం:

నాన్ ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్ కమిటీ ఛైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఆదివారం సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా రూ.33,600 కోట్ల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.




"అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఓఆర్ఆర్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయి. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు అందిస్తున్నాం. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా.. మరికొన్ని శాఖలకు తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్‌లో అన్ని శాఖలకు సమానంగా పంచాలి. శాఖల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటినీ

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-శీలం స్వామి**



వలిగొండ జూన్ 22 (నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశం ప్రకారం కార్యాచరణలో భాగంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో 250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల పింఛన్, అలాగే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు సీలోజు శ్రీరాములు, కొండూరు శ్రీరాములు, కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, కొండూరు సత్తయ్య, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఫౌండేషన్ సహకారంతో నూతన వాటర్ ఫిల్టర్ ప్రారంభం





**- వై.ఎస్.ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు**

మోటకొండూరు: జూన్ 22(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని అమ్మనబోలు మధిర అబిద్ నగర్ నూతన గ్రామ పంచాయతీకి 2023 ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో భాగంగా అబిద్ నగర్ గ్రామ ప్రజలు మాకు మంచి నీటి శుది కేంద్రం (వాటర్ ఫిల్టర్) ఏర్పాటు చేయాలిని కొరగానే మా గ్రామానికి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చి నూతన వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి ఆదివారం రోజు ప్రారంభించిన జల ప్రధాత,మోటకొండూరు మండల అభివృది ప్రధాత,పేదల పెన్నిధి, వై.ఎస్.ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి మాట్లాడుతూ...ప్రజల దాహార్తి తీర్చడానికి మన మండలంలోని అన్ని గ్రామాలకు వాటర్ ఫైల్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు మంచి నీటి కోసం ఇబ్బంది పడకూడదని మండలంలోని ప్రతి గ్రామంలో మంచి నీటి శుది కేంద్రాలను ఏర్పాటు చేస్తాను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన నావంతు సహాయం చేస్తూతున్నని ఇంకా మును ముందు కూడా మంచి సేవ కార్యక్రమాలు చేపడతాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమ్మనబోలు,అబిద్ నగర్ గ్రామ పెద్దలు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాయగిరిలో కె.ఎం.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం...






**- ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించిన జిల్లా డీసీపీ అక్షాంష్ యాదవ్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:జూన్ 22(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ పరిధిలో 3వ వార్డు రాయగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం రోజున గ్రామ వాస్తవ్యుడు కే.ఎం.ఆర్ సురక్ష,మల్టీస్పెషల్టి హాస్పిటల్ అధినేత కాయితి వెంకట్ రెడ్డి, డాక్టర్ కె.మణికాంత్ రెడ్డి, కాయితి హనీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ అక్షాంశ యాదవ్ యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు కేఎం ఆర్ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్ ను అభినందించారు. అనంతరం,వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ కె.మణికాంత్ రెడ్డి మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత చదువుల కొరకు హైదరాబాద్ కి వెళ్లి ఒక డాక్టర్ గా పట్టా పొంది సొంతంగా జిల్లా కేంద్రంలో కే.ఎం.ఆర్ సురక్ష హాస్పిటల్ ఏర్పాటు చేసుకుని కార్పొరేట్ స్థాయిలో 24 గంటల అందుబాటులో తక్కువ ఖర్చుతో గ్రామ మరియు జిల్లా ప్రజలకు మంచి వైద్యం అందిస్తూన్నామని అన్నారు. నా సొంత గ్రామములో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉ ఒదని తెలిపారు. దాదాపుగా మండలంలోని కూనూరు, బాలంపల్లి,కేసారం రాయగిరి,దాదాపుగా 300 మందికి వైద్య పరీక్షలు అందించామనిఅవసరం ఉన్నవారికి ఈసీజీ,ఉచిత రక్త పరీక్ష షుగర్ పరీక్షలు మరియు బిపి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశమని తెలిపారు.అనంతరం వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాయితీ అనీష్ రెడ్డి,రిటైర్డ్ హెడ్మాస్టర్ కాయితీ హనుమంత్ రెడ్డి,అవస్తి రాజేంద్ర ప్రసాద్ దత్తాయి పల్లి మాజీ సర్పంచ్ నుచ్చు రమేష్,మదర్ డైరీ మాజీ డైరెక్టర్,ఒగ్గు బిక్షపతి కె.వెంకటరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య,కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల యాదగిరి,మాజీ సర్పంచ్ కళ్లెం బాల్ నరసయ్య,రవీందర్, వైద్యులు డాక్టర్ కె.మణికాంత్ రెడ్డి ఎంబిబిఎస్ ఎండి జనరల్ మెడిసిన్,డాక్టర్ ఎం.ఆర్చిత రెడ్డి, ఎంబిబిఎస్ ఎండి.పీడియాట్రిక్ట్,డాక్టర్ పి.మేఘనాశ్రీ ఎం.బి.బి.ఎస్ ఎం.ఎస్ ఆప్తమాలజీ, డాక్టర్ టి దుర్గాప్రసాద్ ఎంబీబీఎస్ ఎంఎస్ జనరల్ సర్జరీ,డాక్టర్ ఎం.లక్ష్మణ్ ఎంబిబిఎస్ ఎంఎస్ జనరల్ మెడిసిన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ






**- 3500 ఇండ్ల పట్టాలు పంపిణీ**

నకిరేకల్ జూన్ 22 ( నిజం చెపుతాం)ఆదివారంనాడు నకిరేకల్ నియోజకవర్గం లో ఇందిర గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం భారీ సంఖ్యలో మినీ స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల కింద మంజూర్కైన 3500 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈకార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నేలికంటి సత్యం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ నియెజకవర్గ ప్రజాప్రతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ :ఆనాడు 10 సంవత్సరాల్లో ఒక ఇల్లు కూడా పేదోళ్లకు ఇవ్వలేదు నాటి ప్రభుత్వం కేవలం ఎన్నికల అప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇస్తాం అని మాయ మాటలు చెప్పారు తప్పితే ఎక్కడ ఎవరికీ ఇవ్వలేదుకానీ మన ప్రజా ప్రభుత్వం మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గం కు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేసి ఈరోజు మీకు పత్రాలు అందిస్తున్నాము ఇందిరమ్మ ఇల్లు అంటేనే పేదోడి కల ఆ కళను ఈరోజుఈ ప్రభుత్వం నెరవేరుస్తుందిఇది నిరంతర ప్రక్రియ వచ్చే ముదున్నరు సంవత్సరాల్లో సైతం ప్రతీ ఏడు 3500 ఇండ్ల చొప్పున ఇస్తూ పోతాం అని హామీ ఇస్తున్న8 లక్షల కోట్ల అప్పులు చేశారు గత ప్రభుత్వం..ఏమీ అభివృద్ధి చేయలేదు ప్రభుత్వం నుండి ప్రతీ లబ్దిదారుడికి ప్రతి సోమవారం నాడు నిధులు జమ చేస్తాం ఆగష్టు 15 తారీఖు నాటికితెలంగాణ రాష్ట్ర రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం %భూదీజ% ప్రాజెక్టు ను ఎందుకు గతంలోనే పూర్తి చేయలేదునల్గొండ ప్రాంతం తన హక్కుల కోసం పోరాడే ప్రాంతం..కాలేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పుకొని డబ్బులు దోచుకున్నారు పేదలకు 200 యునిట్ ల ఉచిత కరెంట్ ఇస్తున్నాం, 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం, 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ కార్డు.. పరిమితి పెంచినం60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఒక సంవత్సరం లోనే భర్తీ చేశాంఇందిరమ్మ ప్రభుత్వంలో రైతు ను రాజు చేయాలని ఎకారానికి 12 వేలు ఇస్తున్నాం వాసాలమర్రి కి మాజీ ముఖ్యమంత్రి ఫార్ హౌస్ కి దగ్గర ఉంటుంది, ఇండ్లలను కూలగొట్టు కొండి మంచి ఇల్లు మంచి రోడ్లు వేస్తాను అన్నాడుమీ ఎమ్మెల్యే గారు అడిగిన రెండు %వీ=హా% కార్యాలయాలను ఇప్పుడే మంజూరు చేస్తా అన్నారు

# నూతనంగా దీప్తి ఫ్యామిలీ రెస్టారెంట్ హొటల్ ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 22(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ హైదరాబాద్ బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హొటల్ దీప్తి ఆదివారం ఎండి.బాల్ రెడ్డి,రవిందర్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆహ్లాదకరమైన వాతావరణంలో సువిశాలమైన భవనంలో నూతనంగా దీప్తి హొటల్ ఏసీ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రాంత ప్రజలకు హైదరాబాద్ ప్రయాణికులకు యాదాద్రి యాత్రికులకు గొప్ప శుభవార్తగా తెలుపుతూ.. రుచి శుచి నాణ్యమైన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా హొటల్ పరిశ్రమలలోఅనుభవం కలిగిన వంట మాస్టర్లచే మంచి నాణ్యమైన భోజనం అందిస్తున్నమని,శుభకార్యాలకు,మినీ ఫంక్షన్లకు మా దీప్తి హొటల్ ద్వారా ఫుడ్ సప్లై చేస్తున్నామని ఈ అవకాశాన్ని జిల్లా మరియు పట్టణం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.


# స్థానిక సంస్థల ఎన్నికల కొరకె రేవంత్ రెడ్డి పథకాలు

**- ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 22(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో ఆదివారం రోజున నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల కొరకే ప్రజలను మాయ చేసి అందుకు రైతుబంధుకాని, ఇందిరమ్మ ఇంట్లో భూమి పూజ కార్యక్రమాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలు జరగగానే ఈ పథకాలను నిలిపివేస్తారని ప్రజలను అమాయకులను చేసి ఓట్లను దండుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ప్రజలు కూడా గమనించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. మీకు పేదల మీద చిత్తశుద్ధి ఉంటే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అడ్వాన్సుగా పైసలు వారి అకౌంట్లో జమ చేసి వారికి ఇండ్లను నిర్మించుకునే విధంగా చేయాలని తెలిపారు. ఎన్నికల ముందు ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వడం లేకుండా రైతులను మోసం చేస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచులు సంగప్ప, వెంకటేశం, అడ్వకేట్ లక్ష్మణరావు,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ తదితరులు ఉన్నారు.

# వర్షం కోసం నిడు కలశాలు,భజనలతో ప్రజలు 11వ దిండి మహా పాదయాత్ర




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 22(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజక వర్గం మానూరు మండలం ఎల్గొయి,అతిమ్యల్ గ్రామాలకు చెందిన ప్రజలు వర్షం కోసం ఆదివారం రోజున 11వ సారి దిండి మహా పాదయాత్ర చేపట్టారు.మృగశిర కార్తె కంటే ముందే వర్షాలు కురిశాయి తర్వాత వర్షాలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు.తమ ఆరాధ్య దేవత ఖేడ్ మండలం తుర్కపల్లి భూ లక్ష్మమ్మకు జలాభిషేకం చేసేందుకు 14 కిలోమీటర్లు దూరం భజనలు చేస్తూ, నిండు కళాశాలతో పాదయాత్ర చేపట్టి నట్లు ప్రజలు తెలిపారు.వర్షం కోసం ఇది 11వ సారి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.ఎల్గొయి,అతిమ్యాల్ గ్రామాల నుండి ప్రజలు నిండు కలశాలతో భజనలతో పాదయాత్ర బయలు దేరి నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామంలోని శ్రీ భూలక్ష్మీ మాత మందిరం వరకు పాదయాత్ర గ చేరుకుంటారు.పాదయాత్ర తో వచ్చిన వారికి తుర్కపల్లి గ్రామ ప్రజలు నిండు కలశాలతో భజనలతో పాదయాత్ర తో వచ్చిన వారికి ఘనంగా స్వాగతం పలికి ఆలయం లోఅమ్మ వారిని దర్శించుకొని పూజ కార్యక్రమం నిర్వహించి నిండు కలశాలలో తెచ్చిన జలని జలాభిషేకలు చేచి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకుని అమ్మవారిని కోరుతూ వర్షాలు సమృద్ధిగా కురువలని పడి పంటలు బాగా పండాలని రైతులు,ప్రజలు,పిల్ల పాపాలు అందరూ సుఖ సంతోషాలతో ఉ ఒడాలని అమ్మ వారి కరుణ కటాక్షాలు ఆశీస్సులు అందరి పైన చూపాలని ఎల్గొయి, ఆతిమ్యాల్ గ్రామ ప్రజలు అందరూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్గొయి మాజీ సర్పంచ్ విఠల్ రావ్ పాటిల్,గ్రామ ప్రజలు,ఆతిమ్యల్ మాజీ సర్పంచ్,గ్రామ ప్రజలు, తుర్కపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చండి అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రజలకు ఉప్పల జూన్ 22 నిజం చెపుతాంచిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ లో నివసించే ఉప్పల్ పుర ప్రముఖులు సల్ల రాజిరెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా వారి నివాసంలో అమ్మవారి చండీ హొమం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ,ఆర్టి కార్యక్రమంల పాల్గొన్న ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం రాజి రెడ్డి గారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి మరియు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ గారికి శాలువాతో సత్కరించి వేద పండితులు చండీ అమ్మవారి ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో ఉప్పల్ పుర ప్రముఖులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇసుక టోకెన్..వందల ట్రాక్టర్ల కు అండ.

**- ఇందిరమ్మ ఇసుక పక్కదారి..**
**- రెవిన్యూ అధికారుల మౌనం.. ఆందోళనలో లబ్ధిదారులు.**
**- పర్మిషన్ ఇచ్చింది తిరుమలాయపాలెం , తవ్వకాలు నూతనకల్ బంగ్లా ,**

తిరుమలాయపాలెం జూన్ 22 నిజం చెపుతాం న్యూస్అక్రమ ఇసుక రవాణాను కఠిన తరం చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను తిరుమలాయపాలెం మండలం రెవిన్యూ అధికారులు బేఖతార్ చేస్తున్నారనటానికో ఇదో నిదర్శనం. కేవలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేటాయించాల్సిన ఇసుకను ప్రైవేట్ నిర్మాణాలకు కేటాయించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అధికార కాంగ్రెస్ పేరు చెప్పుకొని కాకరవాయి ముజాహిద్ పురం, సోలిపురం,మూల మర్రి తండా పరిధిలోని పాలేరు వాగు నుంచి అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు.. రెవిన్యూ శాఖ నుంచి అనుమతులు తెచ్చుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకే రెవెన్యూ అధికారులు ఇసుకకు అనుమతించాల్సి ఉండగా ఒకే ఒక్క టోకెన్ పర్మిషన్లు తెచ్చుకొని రోజుకు పదుల సంఖ్యలో ఒక్కో ట్రాక్టర్ అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.అధికారుల నిఘా కరువు.కాకరవాయి ముజాహిద్ పురం, సోలిపురం,మూల మర్రి తండా వాగుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర గ్రామాలకు ఇసుక తరలిస్తున్నా కనీసం పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పర్మిషన్ తీసుకొని ట్రాక్టర్ యజమానులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు, పోలీసులు గానీ పట్టించుకోవడంలేదని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. వర్షాలు పడితే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడం కోసం ఇసుక కూడా దొరకదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భీమ ఫేస్ 2 కెనాల్ కు నీళ్లు విడుదల




**- అన్నదాతల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**
**- భీమ ఫేస్ 2 కెనాల్ కు నీటిని విడుదల చేసిన దేవరకద్ర,వనపర్తి, శాసనసభ్యులు మేఘా రెడ్డి,మధుసూదన్ రెడ్డి**
**- 92,000 ఎకరాల ఆయకట్టుకు అందనున్న సాగునీరు**
**- ముందస్తు నీటి విడుదలతో అన్నదాతల ఆనందం**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 22 (నిజం చెపుతాంఆదివారం భీమ ఫేస్ 2 స్టేజ్ 1 వద్ద వారు మోటార్లను ప్రారంభించి సాగునీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నేడు తెలంగాణ రాష్ట్రంలో పండగ వాతావరణం నెలకొందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ బియ్యం, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, లాంటి అనేక పథకాలతో నేడు గ్రామ గ్రామాణ ప్రభుత్వ పండగ వాతావరణం నెలకొందని వారు పేర్కొన్నారు.నేడు భీమ పేస్ 2 ద్వారా ఒక నెల ముందుగా నీటిని విడుదల చేస్తున్నామని దీంతో అన్నదాతలు ముందస్తు తూకాలు, నారుమడులు తయారు చేసుకోవచ్చని వారు సూచించారు.రామన్ పాడు ప్రాజెక్టు పూర్తిగా నిండి ఉండడంతో నేడు బీమా పంప్ హౌస్ లోని మోటార్లను ప్రారంభించామని వారు తెలిపారు.12 మెగావాట్ల సామర్థ్యం గల ఈ మోటర్లు 750 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తాయని వారు తెలిపారు.ఈ నీటి ద్వారా దేవరకద్ర నియోజకవర్గంలోని 22వేల ఎకరాలకు.... వనపర్తి నియోజకవర్గం లోని 18 వేల ఎకరాలకు....కొల్లాపూర్ నియోజకవర్గం లోని 52 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎ స్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ కేశవరావు, డి ఈ కిరణ్ కుమార్, ఏఈలు మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రశాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం




**- డి.ఎస్.పి రవీందర్ రెడ్డి సిఐ నాగబాబు ఎస్ఐ మేడే ప్రసాద్ ట్రైనర్ ఎస్సై మనిషా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు, జూన్ 22: (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో దుర్గా ఓసీ కంపెనీలో నిషేధిత మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంజాయి వంటి నిషేధిత మత్తుపదార్థాలను వాడడం, కలిగి ఉండటం నేరంగా పరిగణించబడుతుందన్నారు. మాదక ద్రవ్యాల వాడకమ వల్ల మనిషి మెదడు, శరీరంతో పాటు కుటుంబం, సమాజం పైనా తీవ్ర దుష్ప్రభావాలు కలుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఐ ఓ పి ఇన్స్పెక్టర్ నాగబాబు, ఎస్ఐలు ప్రసాద్, పీఎస్ఐ మనీషా, ఇతర పోలీసు సిబ్బంది, దుర్గా ఓసి మేనేజర్ ముత్తు కుమార్ పాల్గొన్నారు.పోలీసు శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం స్థానిక కార్మికులు మరియు ఉద్యోగుల్లో మత్తుపదార్థాల హానికారకతపై చైతన్యం తీసుకురావడంలో ఉపయోగపడింది.

# యోగ గొప్పతనం వైసిపి నాయకులకు తెలియదు

**- టిడిపి నాయకులు**




మచిలీపట్నం, జూన్ 22,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.యోగ గొప్పతనం వైసిపి నాయకులకు తెలియదని,అందుకే బురద జల్లుతున్నారనీ టిడిపి నాయకులు విమర్శించారు.టిడిపి కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ విశాఖపట్నం వేదికగా జరిగిన యోగ దినోత్సవం వేడుకలు వైభవంగా జరగటంతో దానిని తట్టుకోలేక వైసిపి నాయకులు బురద జల్లుతున్నారని ఆరోపించారు.కల్తీ మద్యం తో వ్యాపారాలు చేసిన వైసిపి నాయకులు విమర్శలు గుప్పించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రజలు గర్వించే విధంగా యోగా వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా వైభవంగా జరిగాయని ,దీనిని తట్టుకోలేని వైసిపి నాయకులు విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.విశాఖపట్నంలో జరిగిన యోగా దినోత్సవం ప్రపంచ రికార్డు సాధించిందని,దీనిని తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రానికి మంచిపేరు రావటం వైసిపి నాయకులు ఓర్చుకోలేరని,వారి స్వభావమే అంత అని ఎద్దేవా చేశారు.మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్స్ కూడా విజయవంతం అవ్వడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో మంచి పేరు వచ్చిందని అన్నారు.లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చారని గుర్తు చేశారు.దానిని సైతం కూడా ఓర్చుకోలేక విషం చిమ్మారని విమర్శించారు.టిడిపి ఎప్పుడూ అభివృద్ధికే పాటు పడుతుందని ,కానీ వైసిపి వినాశనానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని దుయ్యబట్టారు.ప్రజలచేత ఛీ కొట్టించుకొనే పరిస్థితి తెచ్చుకో వద్దని హితవు పలికారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాషా, పి.వి. ఫణి కుమార్, జి.గోపి చంద్,పి.వెంకట కాంతా రావు,కే.రవి కిరణ్, కె.శ్రీనివాస రావు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నీలకంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య ) గుడి, మరియు విగ్రహ ప్రతిష్ట జరిపించుటకు ఏకగ్రీవ తీర్మానం




కోదాడ తొగర్రాయి, జూన్ 22 ( నిజం చెపుతాం న్యూస్) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో ఆదివారం పెద్ద గౌడ్ బాలె బోయిన వేలాద్రి ఆధ్వర్యంలో కాటమ్మయ్య మర్రి చెట్టు ఆవరణలో తొగర్రాయి గ్రామ .గౌడ కులస్తుల పెద్దల సమక్షంలో తొగర్రాయి గ్రామంలో శ్రీ నీలకంఠ మహేశ్వర స్వామి ( కాటమయ్య) గుడి నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట చేయుటకు కుల పెద్దల సమక్షంలో సుదీర్ఘ ఆలోచనలు చేసి ఏకిగ్రీవ తీర్మానం చేయనైనది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ పెద్దలు మాట్లాడుతూ, మనదేశంలో మన పూర్వీకుల కాలంలో ఎంతో పేరు ప్రతిష్టలు కలిగిన మన కమ్యూనిటీ బ్రాహ్మణ కులం నుండి విడిపోయి ఎవరికీ ఇష్టం వచ్చినట్లు వారు స్వయంగా చేతి వృత్తులు ఎంచుకొని, కల్లుగీత కార్మికులుగా, గౌడ, గౌడ్ అనే నామముగా జీవిస్తూ, మనల్ని మనం తగ్గించుకొని ఎవరికో ఒకరికి చేతులు చాస్తూ జీవిస్తూ వస్తున్నాము. కానీ ఈ తరంలో మన యొక్క కుల వంశాన్ని గుర్తు చేసుకుంటూ మన కులస్తుల ఆరాధ్య దైవమైన నీలకంఠ మహేశ్వర స్వామి (కాటమయ్య) దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో దేవాలయాలు, విగ్రహం ప్రతిష్ట చేసుకోగలుగుతున్నారు. ఈ తరుణంలో మన గ్రామంలో ఇప్పటివరకు అలాంటి ఆలోచన లేకుండా మనం ఇప్పటివరకు అలానే ఉండిపోయినాము. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ఈరోజు ఈ కాటమయ్య మరి చెట్టు ఆవరణలో శ్రీ నీలకంఠ మహేశ్వర స్వామి ( కాటమయ్య) నూతన దేవాలయం, మరియు విగ్రహ ప్రతిష్ట చేయుటకు మన కుల పెద్దలు, యువతి, యువకులు, ప్రతి ఒక్కరూ సుదీర్ఘ ఆలోచన చేసి ఈ నిర్ణయం తీసుకున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉండదని వారు ఆనందాన్ని వ్యక్తపరిచారు. మరియు ఈ దేవాలయం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ఒక సైనికులు వలె తమ వంతు కర్తవ్యం గా ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తారని, మన కులస్తులకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తారని, ప్రతి ఒక్కరిని పేరు పేరునా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతీ యువకులు, వివిధ హోదాలలో ఉన్న గౌడ మిత్రులు, విద్యావంతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు సహాయం



మచిలీపట్నం, జూన్ 22,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. పోలవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి లంకీ శెట్టి బాలాజీ ఫ్రెండ్ సర్కిల్ ఆద్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసారు.మచిలీపట్నంలో ని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు,దుస్తులు,నగదును అందచేసారు.పోలవరం గ్రామానికి చెందిన మురాల లక్ష్మి కుమారి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది.ఈ ప్రమాదంలో 30 వేల నగదు,ఇతర విలువైన వస్తువులు పూర్తిగా దగ్ధం అయినట్లు లంకిశెట్టి బాలాజీ తెలిపారు.దాదాపు లక్ష రూపాయల వరకు ఆర్థిక నష్టం జరిగినట్లు చెప్పారు.అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారాన్ని లక్ష రూపాయల వరకు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడపా మురళీ,ఈశ్వర రామాంజనేయులు,ఎస్.పవన్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించడం మాజీమంత్రి

మహబూబ్ నగర్ మే22, (నిజం చెపుతాం) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన రిపోర్టర్ దాసరి నర్సింహులు పార్థివదేహానికి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారు నివాళ్లు అర్పించారు. మహబూబ్ నగర్ మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఆయన ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విధులు ముగించుకొని ఇంటికి వస్తున్న నర్సింహులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమని అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి గారి వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, జర్నలిస్ట్ సంఘం నాయకులు బండి విజయ్ కుమార్, అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.



# ముత్యాలమ్మ జాతర తీర్థం మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం



**-ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తొగరు మూర్తి.**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూన్ 22..నిజం చెపుతాం న్యూస్..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణ గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ వారి జాతర తీర్థ మహోత్సవాలను మంగళవారం బుధవారం రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు ముత్యాలమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తొగరుమూర్తి తెలిపారు. శనివారం శ్రీ వారి ఆలయంలో జరిగిన కమిటీ సమావేశంలో మూర్తి మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరుగాంచిన శ్రీ ముత్యాలమ్మ వారి జాతర తీర్థం ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. రామచంద్రపురం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ శ్రీ ముత్యాలమ్మవారిని దర్శించి తల్లి అనుగ్రహం పొందవలసిందిగా కోరారు. అమ్మవారి తీర్థం సందర్భంగా పాఠశాలల విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అందరికీ సరస్వతి దేవి పూజలు నిర్వహించి ఉచితంగా పుస్తకములు పెన్నులు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశం ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాల్సిందిగా తొగరుమూర్తి విజ్ఞప్తి చేశారు.



ఆలయ కమిటీ అధ్యక్షులు మర్రి గణపతి కార్యదర్శి రెడ్డి కృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 25వ తేదీన శ్రీ ముత్యాలమ్మ వారి ఆలయం వద్ద తొగరు మూర్తి గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి ప్రసాదం స్వీకరించాలని కోరారు.ఈ సమావేశంలో మద్దెల అశోక్,కొమరిగిరి వెంకట రమణ,గొర్రెల నరసింహా,మర్రి నరసింహా విజయ్, ఉజురు చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 22 (నిజం చెపుతాం) పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన తన బాల్యమిత్రుడు పెద్ద పాష కూతురు వివాహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.కొత్తకోట లోని బి పి ఆర్ గార్డెన్లో ఆదివారం నిర్వహించిన వివాహానికి హాజరైన ఎమ్మెల్యే వధూవరులను ఆశీర్వదించి తన మిత్రుడితో కాసేపు మాట్లాడి వివాహానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగి కాసేపు సందడి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, పెద్దమందడి మండల మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, గ్రామ నాయకులు సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి భరోసా...

## - వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 22 (నిజం చెపుతాం)పెద్దమందడి మండలం గట్ల ఖానాపురం లో ఇటీవల జరిగిన రేణుక హత్య ఉదాంతానికి సంబంధించిన వివరాలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలుసుకున్నారు.ఆదివారం గట్లకానాపురం గ్రామంలోని బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి వారితో మాట్లాడారు.గతంలోనే భర్త చనిపోయిన రేణుక నేడు హత్యకు గురికావడం వారి సంతానం ముగ్గురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు మొత్తం ఐదు మంది అనాధలు అయ్యారని వారిని ఆదుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వారికి అన్నదండగా ఉంటానని భరోసా కల్పించారు.

# ప్రతి ఒక్కరు సంఘం బలోపేతానికి పనిచేయాలి






**- ప్రతి ఒక్కరు సంఘం బలోపేతానికి పనిచేయాలి**
**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**
**- సంఘం బలోపేతానికి రోజుకు 2 గంటలు కేటాయిద్దాం**
**- 33 జిల్లాలలో వనపర్తి ముందు ఉంచుదాం**
**- "హమ్ బదిలేంగే" కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 22 (నిజం చెపుతాం)ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు రోజుకు 2 గంటలు కేటాయిస్తే 33 జిల్లాలలో వనపర్తి నియోజకవర్గం ముందంజలో నిలుస్తుందని ప్రతి ఒక్కరు సంఘం బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుఆదివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన హం బదిలేంగే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి పలువురు రాష్ట్ర నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ సంగం బలోపేతానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, సంఘ నాయకులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మత తత్వ పార్టీలు చేసే విష ప్రచారాన్ని విద్యార్థి లోకం తరిమి కొట్టాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఒక్కొక్క విద్యార్థి నాయకుడు 100 ఓట్లు వచ్చేలా ప్రయత్నించి పార్టీ బలోపేతానికి సహకరించాలని ఆయన అన్నారు.సంఘం సభ్యత్వ నమోదులో వనపర్తి నియోజకవర్గ ముందు ఉండాలన్నారు.ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పాలనలో నేడు విద్యా వ్యవస్థ పూర్తిస్థాయిలో పటిష్టమవుతుందన్నారుఇంటిగ్రేటెడ్ హబ్ నిర్మాణాలు, విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు పెంచడం 4%స్త్ర% సిటీ ని ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించడం లాంటి అనేక పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.మొదటగా ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర నాయకులకు గౌరవంగా స్వాగతం పలికి ర్యాలీగా బయలుదేరి వచ్చిన విద్యార్థులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, సంఘం నాయకులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థుల వ్యక్తిత్వ వికాస ముగింపు సభలో యండమూరి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)జూన్ 22:- గత 20 రోజుల నుండి ఉభయగోదావరి జిల్లా ల ఏపీ సెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు కైట్ కాలేజీ యాజమాన్యం పోతుల విశ్వం ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస అవగాహన సదస్సులో ఈ 20 రోజులు వివిధ రకాల వృత్తుల్లో నిష్ణాతులైన ప్రొఫెసర్ తో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారి ఇంజనీరింగ్ భవిష్యత్తు ఏ విధంగా ఉంటుంది అనేదానిపై సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో ప్రొఫెసర్ డాక్టర్ మురళీకృష్ణ, ప్రముఖ నటుడు దర్శకుడు కేకే ప్రదీప్, తదితర ప్రముఖులతో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు భవిష్యత్తు లో వారి ఎదుగుదలకు ఈ విధంగా తోడ్పడుతుందో సమాజంలో ఎవరితో ఎలా మెలగాలో ఈ సదస్సులో తెలిపారు ఈ అవగాహన సదస్సు ముగింపు సందర్భంగా ప్రముఖ రచయిత దర్శకుడు యండమూరి వీరేంద్రనాథ్. ప్రత్యేక అతిథిగా విచ్చేసి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పిల్లలతో ఎలా ఉండాలని తల్లిదండ్రులకు తల్లిదండ్రులు గురువులు సమాజంలో ప్రతి ఒక్కరితో ఏ విధంగా మెలగాలో విద్యార్థులకు కళ్ళకు కట్టినట్టు వివరించారు యండమూరి వివరించిన విధానాన్ని చూసి కొంతమంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తం చేశారు అలాగే చదువుకోవడం గొప్పకాదన చదువుకున్నవారు తమ చదువు సమాజానికి పెంచిన తల్లిదండ్రులకు చెప్పిన గురువులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో ఏ విధంగా ఉపయోగించాలో ప్రత్యేకించి ప్రతి ఒక్కరిని ఉద్దేశించి వివరించారు ఈ కాలంలో ప్రతి ఒక్కరు ఇంజనీరింగ్ చదువుతున్నారని అయిన తర్వాత ఉద్యోగం వచ్చిన మరుసటి రోజు నుంచి తల్లిదండ్రులని మరిచిపోయి వారి ప్రవర్తన మారిపోతుందని దానివల్ల చదివిన చదువుకి అర్థం ఉండదని రేపొద్దున్న వారికి కూడా ఇదే పరిస్థితి వస్తుందని ప్రతి ఒక్కరు గమనించి తల్లిదండ్రులు గురువులు సమాజం మిత్రులను ఎప్పటికీ మరువరాదని యండమూరి వీరేంద్రనాథ్ విద్యార్థులకు అవగాహన కల్పించి వారితో ఆయన చెప్పిన ప్రతి మాటకి ఆషాద్వనాలు మారుమూగేలా విద్యార్థులతో కలిసి మెలిసి ప్రతి విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినా ప్రతి విద్యార్థికి వారి తల్లిదండ్రులకు తమ కాలేజ్ బృందానికి పేరుపేరునా కైట్ ఇంజనీరింగ్ కాలేజీ తరపున చైర్మన్ పోతుల విశ్వం అభినందనలు తెలిపారు.




# మామిడాడ లో నూతనముగా గగన్ బ్యూటీ పార్లర్ ప్రారంబోత్సవం





నిజం పత్రిక స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా):కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడిమండలం, గొల్లల మామిడాడ పాటి మీద మహిళల కు అందరకు అందు బాటు లో ఉండే దిశగా అతి విశాల మయిన ప్రాంతం లో గగన్ బ్యూటీ పార్లర్ ను, శ్రీ విద్య (కాస్మొటాలిజిస్ట్)ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి కి చెందిన ప్రముఖ హ్యాపీ బ్యూటీ అకాడమి అధినేత వనజ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ గగన్ బ్యూటీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా వనజ మాట్లాడుతూ తన దగ్గర శిస్యురాలు గా నేర్చుకొని ఈ రోజు తన సొంతం గా ఈ పార్లేల్ ఏర్పాటు చెయ్యడం తనకు చాలా సంతోషంగా ఉందని, ప్రతీ ఒక్కరు శ్రీ విజయని ఆదర్శంగా తీసుకొని తమకు తాముగా మనం అనుకున్న గోల్ ని మహిళలు విజయవంతంగా చేసుకోవాలని పేర్కొన్నారు. మరొక సారి తన శిస్యురాలు ప్రారంబోత్సవ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. గగన్ బ్యూటీ పార్లేల్ అధినేత శ్రీవిజయ(కాస్మొటాలిజిస్ట్ )మాట్లాడుతూ మామిడాడ గ్రామం లో పాటి మీద ఈ రోజు గగన్ బ్యూటీ పార్లల్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మహిళలు అందరకి ఎంతో ఆహ్లాద కారమయినా వాతావరణం లో మీకు "గగన్ బ్యూటిఫుల్ " సేవలు అందచేయబడతాయని ఆయన తెలిపారు. తమ దగ్గర అన్ని రకములు ఫెషియల్, కార్బన్ పీల్, పర్మినెంట్ ఇబ్రోస్, బైడేల్ మేకప్స్, బ్రేడిల్ మేహిండిస్, శారీ డ్రీపింగ్, శారీ ప్రీ ప్లే టింగ్, నైయిల్ ఆర్ట్స్, హెడ్ మసాజ్, మేనిక్యూర్, పెడిక్యూర్, ఇయర్ లేప్, హైడ్రా ఫిషయల్ తమ ప్రత్యేకతగా తెలుపుతూ, తక్కువ ఖర్చులో సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసామని వివరించారు. ఈ ఏర్పాటు కు సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషిలకు అలాగే తమ గురువు, హ్యాపీ బ్యూటీ అకాడమీ అధినేత వనజ మేడం వచ్చి వారు చేతులు మీదుగా గా ప్రారంభించాడం చాలా సంతోషం గా ఉందని,బ్యూటీ పార్లర్ ఓపెనింగ్ సందర్బంగా అందరికి కృతజ్ఞతలు ఆమె తెలియచేశారు.

# వైద్యుల సేవలకు ఏపీఎంసీ పూర్తి సహకారం

## - చైర్మన్ శ్రీహరి రావు



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)జూన్ 22: -వైద్యుల సేవలకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏపీఎంసీ) పూర్తి సహకారం అందిస్తుందని దాన్ని సద్విని పరచుకోవాలని ఏపీఎంసీ చైర్మన్ డాక్టర్ దగ్గుమళ్ళ శ్రీహరి రావు సూచించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్యులకు నమోదు (రిజిస్ట్రేషన్), పునరుద్ధరణ (రెన్యువల్) కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నామని శ్రీహరి రావు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా శ్రీహరి రావు కాకినాడలోని రాంకోసాలో ఆదివారం విలేకరులతో సమావేశం నిర్వహించి ఏపీఎంసీ విధానాలను వివరించారు. గతంలో వైద్యులు తమ విధి నిర్వహణ నిమిత్తం రెన్యువల్ కోసం విజయవాడకు వచ్చేవారని ఇప్పుడు ఆ ప్రక్రియను తొలగించి ఆ పక్రియను జిల్లాల్లోని ముఖ్య కేంద్రాల్లో ఈ రిజిస్ట్రేషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే విధులు నిర్వహించే వైద్యులు ప్రతి ఏడాది ఆరు పాయింట్లు చొప్పున ఐదేళ్ల నిర్వహించే రిజిస్ట్రేషన్లో 30 పాయింట్లు పొందాలని సూచించారు. ఎటువంటి అర్హత లేకుండా వైద్యం చేసే నకిలీ వైద్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వైద్యులు అక్కడ నో అబ్జెక్షన్ పత్రం తీసుకొని రాష్ట్రంలో వైద్య సేవలు అందించాలని సూచించారు. వయసు మళ్ళిన వైద్యులకు వారి అర్హతలు నమోదు చేసు కునేందుకు ఇదొక మంచి సువర్ణ అవకాశమని తప్పకుండా వారి వైద్య సేవలతో సేవలను సంబంధిత ధ్రువ పత్రాలతో నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు చేసుకునే వైద్యులకు వేలిముద్రలు, వారి సంతకం, కంటి పరీక్షలు తీసుకుంటామని చెప్పారు, అలాగే వారు తమ ఫోన్లోని యాప్ ద్వారా నమోదు చేసుకునే అవకాశాన్ని ఏపీఎంసీ కల్పించిందని దగ్గుమళ్ళ అన్నారు. అర్హత లేని వైద్యులు ఎవరైనా వైద్యులు వైద్య అందిస్తే తమకు తెలియజేయాలని అలా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని చైర్మన్ శ్రీహరి రావు హెచ్చరించారు. ఈ సమావేశంలో వైద్యులు ఎం పవన్ కుమార్, జిఎస్ మూర్తి, ఎంవి ఆనంద్, చిట్లా కిరణ్, ఆదిత్య, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టు జీవన్ సంస్మరణ సభ...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)జూన్ 22: - సీనియర్ జర్నలిస్టు జేబీజే జీవన్ మృతికి సంతాపంగా నిర్వహించిన సభను ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాకినాడలోని రెవెన్యూ అసోసియేషన్ భవన్లో జీవన్ సంస్మరణ సభను వారి కుటుంబీకులు నిర్వహించి అతనితో ఉన్న జ్ఞాపకాలను వివరించారు. జీవన్ కాకినాడ నగరంలో పలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేసుకున్నారు. జీవన్ భార్య జ్యోతి, కుమారుడు సూర్య అతని మిత్రులు చేసిన ప్రసంగం పలువురుని కంటతడి పెట్టించింది. జీవన్ భార్య జ్యోతికి తొలినుంచి సిపిఎం, ఐద్వా మహిళా సంఘం పూర్తి సహకారం అందించి అండగా నిలిచింది. ఈ సందర్భంగా అక్కడికి హాజరైన జర్నలిస్టు మిత్రులు, సహచరులు జీవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా పలువురు అతనితో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

# కాకినాడ లో ఎనిమిదో (9) దఫా 18మందికి సుమారు 16 లక్షల రూపాయల సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ....



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జూన్ 22:-పంపిణీ చేసిన కాకినాడ రూరల్ ఎంఎల్ఏ శ్రీ పంతం నానాజీ...కాకినాడ గుడారిగుంట లో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో గల 18 మందికి సుమారు 16 లక్షల రూపాయలు ముఖ్య మంత్రి సహాయనిది ద్వారా మంజూరు అయిన చెక్కులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు ( దొడ్డ శివ పార్వతి, పబ్బినిడి ఆదిలక్ష్మి, పొన్నాడ శ్రీదేవి, సరిపల్లి జ్యోతి, కురుకూరి సాయిరాం,పెమ్మిరెడ్డి అమ్మాజీ, కొండపల్లి శివ శంకర్, ఆకన ప్రేమవతి, చెల్లె శ్రీనివాస్, పెదపూడి ఫణి, ఎల్లబోయిన భార్గవ్, వాతాడ మహేశ్వర్, వాడ్రెవు సూర్యనారాయణ,అడపా వరలక్ష్మి, కామాడి సత్యవతి, నడిపూడి నారాయణ, కోప్పన తమ్మారావు, లింగం శెట్టి. కుమారి) లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న కూడా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు.ఇప్పటి వరకు 1 కోటి 5 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులు 95 మందికి అందించడం జరిగింది అని తెలిపారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



## గౌతమ్ పబ్లిక్ స్కూల్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 22 (నిజం చెపుతాం) న్యూ నర్సింహా నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన గౌతమ్ పబ్లిక్ స్కూల్ (సీ బీ స్ ఈ) నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు మంచి బోధన చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , ఫౌండర్ ఝాన్సీ రాణి , మురళీధర్ పటేల్ , డైరెక్టర్ విక్రమ్ , హరికా రంగు ప్రసాద్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నేత మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి స్వదేశాగమన శుభాకాంక్షలు

హుజూర్ నగర్ జూన్ 22 నిజం చెపుతాం న్యూస్ గత నెల27 న అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లిన ఉద్యమ నేత ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమంలో భాగంగా అమెరికాలోని డాలస్ లో పార్టీ నిర్వహించిన బహిరంగ సభ కు ముఖ్య అతిథులుగా యువనేత బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వక అధ్యక్షులు కేటీఆర్ తో పాటు హాజరై అనంతరం అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొని అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ కు తిరిగి వచ్చిన తర్వాత తొలిసారిగా సూర్యాపేటకు వచ్చిన సందర్భంగా వారిని కలుసుకుని స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ జెడ్పిటిసి హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు హుజూర్నగర్ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు



వీరమల్ల సుందరయ్య అశోక్ ఉన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నియోజకవర్గం వ్యాప్తంగా విజయవంతం చేయడంలో నాయకుల కార్యకర్త ల కృషిని జగదీష్ రెడ్డి అభినందించారని అన్నారు

## ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ జూన్ 22 (నిజం చెబుతాం )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీలక్ష్మి శాంకరి శిష్య బృందం చే "కూచిపూడి నృత్య హేళ" నిర్వహించారు. అంబ పరాకు, వినాయక కౌతం, జతిస్వరం, బొమ్మ బొమ్మ, హనుమతే నమో నమో, శివాష్టకం, చక్కని తల్లికి, ఆనంద తాండవమాడే, మండూక శబ్దం, తరంగం, హిందోళ తిల్లాన, మంగళం అంశాలను కళాకారులూ ఆరిన, అనఘా, మనస్విని, ప్రశంస, సహస్ర, లిఖిత, శరణ్య, అనైటా, సువిజ్ఞ, నందన వర్షిణి, అనన్య ప్రవస్తి మొదలైన వారు ప్రదర్శించారు. ప్రముఖ నాట్య గురువు పద్మకల్యాణ్ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ప్రజలకు మాదక ద్రవ్యాల నివారణ పై అవగాహన సదస్సు

తుంగతుర్తి జూన్ 22నిజం చెపుతాం తుంగతుర్తి పట్టణంలో స్థానిక కూలీలకు, ప్రజలకు మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కల్పించిన తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ మత్తుతో జీవితం మసి అవుతుంది, వాటిని మానేస్తే జీవితం ఖుషి అవుతుందని అన్నారు. మదకద్రవ్యాలను ప్రతి ఒక్కరూ సైనికుల వలే పనిచేయాలని వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. రైత సమాజంగా తీర్చి దిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా పాటుపడాలని అన్నారు. ఈ డ్రెస్ అనే మహమ్మారి వల్ల మన పిల్లలు మన బావి భారత పౌరులు ప్రమాదంలో పడుతున్నారని వీటిని రవాణా జరగకుండా ఎక్కడికి అక్కడికి నివారించాలని కోరారు. దీనికోసం జిల్లా ఎస్పీ నరసింహ గారి ఆధ్వర్యంలో పటిష్టంగా పనిచేస్తున్నామని




అన్నారు. డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలని చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు.

## నారాయణపురం శక్తి కేంద్రం బిజెపి రచ్చబండ కార్యక్రమం



చిలుకూరు,జూన్ 22 (నిజం చెపుతాం ) చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో నారాయణపురం శక్తి కేంద్రం పరిధిలో బిజెపి రచ్చబండ కార్యక్రమాన్ని సీనియర్ నాయకులు డాక్టర్ కట్టెకోల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేయని హామీలను అమలు చేయాలని మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ డిమాండ్ చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టెకోల దనమూర్తి గౌడ్, వెంకన్న గౌడ్ లను రాష్ట్ర పార్టీ నాయకులు శంకర లింగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇస్లావత్ రవి నాయక్, బోలెపంగు కాశయ్య, మండల సీనియర్ నాయకులు నాగచారి, కొడారు రాము, మీసాల మట్టయ్య మండల ఉపాధ్యక్షులు బోడ అనిల్, ప్రధాన కార్యదర్శి కొండ శీను, గిరిజన నాయకులు పాండు నాయక్, ముక్క ఎల్లయ్య గౌడ్, రణబోతు శ్రీనివాసరెడ్డి,నక్క వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫ్ నగర్ జీర్రాలో ఫర్నిచర్ గోదాంలో అగ్ని ప్రమాదం...

**- 13 మంది లేబర్ లను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది...**

**- ఫైర్ మ్యాన్ ను అభినందించిన స్థానికులు...**

గండిపేట్, జూన్ 22 (నిజం చెపుతాం): ఆసిఫ్ నగర్ జిర్రా లో ఫర్నిచర్ గోదాములో షార్ట్ సర్క్యూట్ తో మంటలు అంటుకొని అగ్గి బూడిద అయిన సంఘటన ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనలో గ్రౌండ్ మొదటి అంతస్తులో మంటలు చెల్లారేగాడంతో అందులో పనిచేసే కార్మికులు వెంటనే పై అంతస్తుకు వెళ్లాడంతో అగ్నిమాపక సిబ్బంది రాడారుల నిచ్చన్ల సహాయం తో 13 మందిని సేఫ్ గా కిందికి దించారు. దీంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు వివరాల్లోకి వెళితే...ఆసిఫ్ నగర్ సీఐ ఆనంద్ కుమార్, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... ఆసిఫ్ నగర్ జిర్రా ప్రాంతానికి చెందిన ఓ ఎన్నారై కి చెందిన జి ప్లస్ త్రీ భవనం ఉంది. అందులో ఫర్నిచర్ గోదామును ఓ వ్యక్తి అద్దెకు తీసుకొని ఫర్నిచర్ గోదాం తో పాటు పై అంతస్తులో మ్యానుఫ్యాక్చర్ తో పాటు స్క్రాప్ ఉంది. ఈ క్రమంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని ఫర్నిచర్ గోదాములో షార్ట్ సర్క్యూట్ శనివారం తెల్లవారుజామున నాలుగున్నర గంటల ప్రాంతంలో మంటలు అంటుకొని చెలరేగాయి. అంతేకాకుండా మొదటి అంతస్తులో స్క్రాప్ కూడా ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. అయితే పై అంతస్తులో పడుకున్న 13మంది కార్మికులు ఆహాకారాలతో పై అంతస్తుకు వెళ్లారు. దీంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారాన్ని అందించారు. నలుగు ఫైర్ ఇంజన్ల వచ్చి మంటలను ఆర్పాయి. అగ్నిమాపక జిల్లా ఫైర్ ఆఫీసర్ వెంకన్న, కరిముల్లా, జిల్లా సహాయ ఆఫీసర్లు భాను ప్రతాప్, షణ్ముఖరావు, ఎస్ ఎఫ్ ఓ లు మహేష్, బిక్షపతి, సుధాకర్, ఆధ్వర్యంలో లాండింగ్ ఫైర్ మ్యాన్ నిసర్ అహమ్మద్ ఖాన్, ఫైర్ మెన్స్ ఎం. ప్రవితన్, హరి ప్రసాద్, అహ్మద్ లు పై అంతస్తులో చిక్కుకున్న 13 మంది కార్మికులను ఫైర్ సిబ్బంది రాడార్ నిచ్చిన సహాయంతో వారిని కిందికి దించారు. కాగా దట్టమైన పొగలతో పై అంతస్తులో కార్మికులు స్పృహ కోల్పోయిన వారిని భుజాలపై ఎత్తుకొని కాపాడిన అగ్నిమాపక సిబ్బందిని స్థానికులతో పాటు అభినందించారు. ఈ సంఘటనలో కార్మికులందరూ ప్రాణాలతో బయటపడడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా గోదాం ఫర్నిచర్ ఓనర్ శనివారం సాయంత్రం వరకు ఫిర్యాదు చేయలేదని ఆసిఫ్ నగర్ ఇన్స్పెక్టర్ ఆనంద్ కుమార్ తెలిపారు. అయితే అగ్నిమాపక సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.



## జనసేన పార్టీ వార్డు ల వారీగా సభ్యత్వాల పంపిణి మరియు కార్యకర్తల సమావేశం




హుజూర్ నగర్ జూన్ 22 నిజం చెపుతాం న్యూస్ జన సేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరీ శంకర్ గౌడ్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు హుజూర్ నగర్ నియోజకవర్గం లో జనసేన సభ్యత్వాల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా జనసేన పార్టీ హుజుర్ నగర్ నియోజకవర్గ నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్, షేక్ హసన్ మియా లూ మాట్లాడుతూ నియోజకవర్గ%శీ%లో సభ్యత్వల పంపిణి చేస్తున్నామని మొదటి దశలో భాగంగా హుజుర్నగర్ పట్టణంలో ని 1వార్డ్,2వార్డ్,24వార్డ్, 26వార్డ్, 8 మరియు 9వార్డ్ లలో కార్యకర్త ల సమావేశం నిర్వహించి, సభ్యత్వాల పంపిణి చేయడం జరిగిందని, రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు రాబోయే స్థానిక ఎన్నికలలో పోటీ చేస్తామని,హుజుర్నగర్ మున్సిపాలిటీ లో జనసేన పార్టీ బలం గా ఉందని, ఎన్నికలలో పోటీ కి కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉ%శీ%డాలని తెలిపారు..ఈ కార్యక్రమం లో వార్డ్ పట్టణ వార్డ్ ఇంచార్జ్ లూ గుణగంటి నాగరాజు, బండారు మహేష్,కొత్త పల్లి శ్రీను, తోట ఆకాష్, ధనుంజయ్, దూలిపాల ఉదయ్, గుండా సతీష్, తమ్మిశెట్టి నరసింహారావు, అల్లవుద్దిన్, నాగరాజు, పుష్ప రాజ్, అదిత్య, కొట్టు రాజేష్, ములకలపల్లి నరసింహారావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

## గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారికి మొట్టమొదటిసారిగా బంగారు బోనానికి అభిషేకం




**- గోల్కొండలో సాయిబాబా శ్రీకాంత్ చారి ఇంట్లో ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకం...**

**- ఈనెల 26న అమ్మవారికి బంగారి బోనంతో పాటు తాళిబొట్టు...**

గండిపేట్, జూన్ 22 (నిజం చెపుతాం): చారిత్రాత్మకమైన గోల్కొండ కోట శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారికి మొట్టమొదటిసారిగా బంగారు బోనాన్ని సాయిబాబా శ్రీకాంత్ చారి తొలిసారిగా అమ్మవారికి చేస్తున్నారు. ఈ బంగారు బోనానికి ఆదివారం గోల్కొండ రిసాల బజార్ ఇంట్లోని అమ్మవారి ఉత్సవమూర్తులకు పంచామృతం అభిషేకం నిర్వహించారు. అనంతరం గోల్కొండ మహంకాళి అమ్మవారికి ఏర్పాటుచేసిన బంగారు బోనాన్ని కూడా పంచామృతం అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి మొట్టమొదటిసారిగా బంగారు బోనాన్ని సమర్పిస్తున్నట్లు వారు తెలిపారు. బోనాల జాతరలో భాగంగా ఈనెల 26న అమ్మవారికి బంగారు బోనంతో పాటు అమ్మవారికి తాళిబొట్టు కూడా ఏర్పాటు చేశారు. ఈనెల 26న గోల్కొండ లోని రీశాల బజార్ నుంచి గోల్కొండ కోట పై ఉన్న అమ్మవారి ఆలయం కు భారీ ఊరేగింపు కొనసాగుతుందని శ్రీకాంత్ చారి తెలిపారు. వంద మంది పోతరాజుల నృత్యాలతో, శివ సత్తుల పూనకంతో కోలాహాలంగా భారీ ఊరేగింపు కొనసాగుతుందని చెప్పారు. అమ్మవారికి పూజలు తమ పూర్వీకుల నుంచి అమ్మవారికి పూజలు చేస్తున్నామని నేడు తమ కుమారులు కూడా అమ్మవారికి పూజలు చేస్తున్నట్లు సాయిబాబా చారి ఈ సందర్భంగా తెలిపారు. ఈ బోనాల జాతర ఉత్సవాలకు పోలీసులు కూడా భారీ బందోబస్తు నిర్వహిస్తూ తమకు సహకరిస్తున్నారని, ఉత్సవాలకు ప్రతి ఒక్కరు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. బొమ్మల కుటుంబ సభ్యులు బొమ్మల శ్రీకాంత్ చారి, శివ చారి, సురేష్ చారి, సాయిబాబా చారి, పద్మాచారి, వాణిశ్రీ మల్లేష్ చారి తదితరులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఈనెల 25న హైదరాబాదులో జరిగే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

ఈనెల 25వ తేదీన హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని రాజ్ బహదూర్ గౌర్ హాల్లో జగనన్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాటిపాముల వెంకట్రాములు, ధూళిపాళ ధనుంజయ నాయుడు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆదివారంనాడు వారు హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లాల్లో బీసీ హక్కుల సాధన సమితి బలోపేతం కొరకు తీసుకోవాల్సిన చర్యల గురించి అలాగే సభ్యత్వ సేకరణ అన్ని జిల్లాల మహాసభలతో పాటు రాష్ట్ర మహాసభలు నిర్వహణ మరియు త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడం లాంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించి అందుకు తగిన కార్యక్రమాలు రూపొందించుకోనున్నట్లు వారు తెలిపారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన అన్ని హామీలు అమలు అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని, అట్టి హామీలు అమలు చేసే విధంగా ప్రభుత్వంపై బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఒత్తిడి తెస్తామని, ఈ జూన్ మాసంలో అన్ని స్కూల్స్ కాలేజీలు తెరిచారని



విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో బకాయిలు ఉన్న అన్ని రకాల ఫీజు రీయింబర్స్మెంట్ ఉపకార వేతనాలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు సమావేశ ప్రాధాన్యతను గుర్తించి సభ్యులు ఉదయం 10 గంటల వరకు రాజ్ బహదూర్ గౌర్ హాల్ కు చేరుకోవాలని వారు కోరారు